నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


ఆదివారం
28 ఏప్రిల్
2024
పేజీలు 12

## గుంటూరు పల్నాడు




# టీడీపీలోకి వరుస చేరికలు

### పెమ్మసాని ఆధ్వర్యంలో 350 మంది చేరిక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఒక్క రూపాయి అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర చరిత్రలో చెట్లు నరికిన నాయకుడు ఎవరైనా ఉంటే అది జగనే.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. గుంటూరులోని తూర్పు నియోజకవర్గంలో గల 6, 57 డివిజన్లలోని సుమారు 350 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో శనివారం చేరారు. పార్టీలో చేరుతున్న వారిని పెమ్మసాని చంద్రశేఖర్ గారు టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరు పేరును ఇండియా మొత్తం వినపడేలా చేస్తాను అని అన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయిన **మిగతా 2వ పేజీలో**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలు సంతోషంగా ఉంటే.. అది జగనన్న పాలన అని, దౌర్జన్యాలు, అరాచకాలతో ప్రజలు కష్టాలు పడుతుంటే.. అది చంద్రబాబునాయుడు ప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి శనివారం 100 మందికిపైగా కార్యకర్తలు చేరారు. వీరంతా శ్యామలానగర్‌లోని మంత్రి విడదల రజిని నివాసానికి చేరుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరిని

**మిగతా 2వ పేజీలో**

- దౌర్జన్యాలు రాజ్యమేలితే.. అది చంద్రబాబు ప్రభుత్వం
- అనైతిక పొత్తులను ప్రజలు ఎప్పుడూ విశ్వసించరు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

### ప్రజలు సంతోషంగా ఉంటే..
# అది జగనన్న ప్రభుత్వం



# ఓటరు నమోదు శాతం పెరగాలి



### ఎన్నికల కమిషనర్ సూచన
### ఎన్టీఆర్ స్టేడియంలో అవగాహన సదస్సు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో మే 13వ తేది జరిగే ఎన్నికల రోజు ఓటరు నమోదు శాతం గణనీయంగా పెంచేందుకు ప్రతి జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఓటరు అవగాహన కోసం లెట్స్ ఓట్ సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువత నిర్వహించిన 3కె వాక్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 18 నుంచి 19 సంవత్సరాలు వయస్సు ఉన్న యువ ఓటర్లు గత సంవత్సరం అక్టోబరులో మొదట జారీ చేసిన ఓటర్ల జాబితాలో చాలా తక్కువుగా 2.5 లక్షలు మంది మాత్రమే ఉన్నారన్నారు. జిల్లా యంత్రాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థల కృషి వలన ప్రస్తుతం యువ ఓటర్లు 10.3 లక్షలకు పైగా పెరిగిందని, ఇది చాలా మంచి సంఖ్య అన్నారు. నూతనంగా నమోదైన ఓటర్లును మరియు మిగతా ఓటర్లు పోలింగ్ రోజు ఓటు వేసేలా చేసే ప్రయత్నంలో భాగంగా ఇటువంటి ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లోను మే 13 వరకు అన్ని జిల్లాలలో ఇటువంటి ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత ఎన్నికలో 79 శాతం ఓటింగ్ నమోదైని, ఈ సారి 83 శాతం ఓటింగ్ నమోదు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయటానికి మే 13 ఓటింగ్ రోజు నూతనంగా నమోదైన యువ ఓటర్లు తో పాటు మిగతా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రం మొత్తంలో గత **మిగతా 2వ పేజీలో**



# గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

**-ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు**
**-పిడుగురాళ్ల పట్టణం, రూరల్ లో పర్యటించిన లావు**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

వచ్చే పది రోజుల్లో ప్రతి కార్యకర్త, నాయకుడు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. శనివారం రూరల్ పరిధిలోని పెద్ద అగ్రహారం, చెన్నాయపాలెంలో ఆయన పర్యటించారు. ముందుగా పిడుగురాళ్ల పట్టణంలో, బీసి లీడర్ **మిగతా 2వ పేజీలో**

## బీసీలకు మేలు చేయని వైసీపీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన బీసీ సమావేశంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, బీసీ నేతలతో కలిసి.. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి పాల్గొన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో.. బీసీలపై అనేక దాడులు జరిగాయని.. బీసీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి.. బీసీలకు ఎలాంటి సంక్షేమం, అభివృద్ధి, సాధికారిత ఎక్కడా అందలేదని గల్లా మాధవి తెలిపారు. బీసీలకు టీడీపీ వెన్నుదన్నుగా నిలిచిందని.. బీసీ మహిళగా తనను గుర్తించి.. చట్టసభలకు వెళ్లేందుకు.. టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. వైసీపీ గత ఐదేళ్లుగా బీసీల్లోని కులాలను విభజిస్తూ.. కేవలం వారి ఓటుబ్యాంకుగా చూడటం దారుణమన్నారు. వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క బీసీ బుద్ధి చెప్పాలని కూటమిని గెలిపించాలని గల్లా మాధవి విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు సంతోషంగా ఉంటే.. అది జగనన్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ కండువాలు వేసి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ టీడీపీ, జనసేనల అనైతిక పొత్తులను, కపట వాగ్దానాలను ప్రజలు విశ్వసించడం లేదని ధ్వజమెత్తారు. ఎప్పుడూ ఒకే మాట మీద నిలబడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలపైనే ప్రజలకు నమ్మకం ఉందని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన పార్టీ అధినేతల పొంతన లేని మాటలకు విసుగుచెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని తెలిపారు. సీఎం జగన్ ఎన్నికల్లో ధైర్యంగా ఒక్కడే సింహంలా పోరాడుతున్నాడని, ప్రతిపక్షాలు ప్రత్యక్షంగా ఒక కూటమి, పరోక్షంగా మరో కూటమి కట్టినా గెలుపుపై విశ్వాసం లేక ధనబలంతో అక్రమ మార్గాలను అనుసరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు చైతన్యవంతులని, వారు చంద్రబాబు పాలనను, జగన్ పాలనను బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఐదేళ్లలో తమకు జరిగిన మేలును పేదలు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. జగనన్నను గెలిపించుకోవడానికి వారంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ఎన్నికల్లో అంతిమ విజయం ధర్మాన్నే వరిస్తుందని, వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

**జనసేనపై భ్రమలు వీడాయి : వీరిశెట్టి సుబ్బారావు**

ఇటీవల జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన రాష్ట్ర నాయకుడు వీరిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పై కాపు సామాజిక వర్గంలో ఉన్న భ్రమలు వీడుతున్నాయని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా తనతో పాటు అనేకమంది జనసేన నాయకులు ఇప్పటికే ఆ పార్టీని వీడారని, రానున్న కొద్దిరోజుల్లో ఇంకా పలువురు ప్రముఖ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారన్నారు. తొలుత వీరిశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో 21వ డివిజన్‌కు చెందిన జనసేన వీరమహిళా నాయకురాలు పసుపులేటి స్వర్ణలతతో పాటు మహిళా నాయకులు స్వాతి, రాణి, కొండమ్మ, రమణమ్మ, 25వ డివిజన్‌కు చెందిన తెలుగు యువత నాయకులు జానీ, ఉదయ్, సురేష్, ప్రేమ్, గురవయ్య, నాగేశ్వరరావు, ఏసుబాబు, శ్రీను తదితరులు 100 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో తోట చిన్ని, ఎస్సీ సెల్ నాయకులు అంత్రాజు రఘు, కరిముల్లా, అశోక్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి రజిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## టీడీపీలోకి వరుస చేరికలు

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వం పై ఆయన విమర్శలు గుప్పించారు. గంజాయి, గుట్కాలు అమ్ముకున్న ఎమ్మెల్యే బాగుపడ్డారని, ప్రజలు మాత్రం ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక రెండు సెంట్లలో ఇళ్ల నిర్మాణం లేదా టిట్కో ఇల్ల అందజేత ద్వారా పేదలకు నివాస సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ సమస్యను తరిమికొట్టే విధంగా ఇండస్ట్రీలు తెస్తామని, ఇంటి నుంచి బయటకు రాలేని మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలకు కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ వైసీపీకి ఐదేళ్ళుగా క్రియాశీలకంగా పనిచేసిన నాయకులు కూడా ఆ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తున్నారని, అందువల్లే టిడిపిలో చేరుతున్నారని వివరించారు. స్థానిక ప్రజలకు రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. టిడిపి నాయకులు భరత్ రెడ్డి, ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు నంబూరు సుభాని, రావి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు పశ్చిమలో గల్లా మాధవి ఆధ్వర్యాన

# వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు!

### లోకేష్ సమక్షంలో టిడిపిలోకి వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మైనారిటీ, బిసి, నేతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున నాయకులు తరలివచ్చి టిడిపిలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర



భవిష్యత్తు కోసం చంద్రబాబు నేతృత్వంలో పనిచేయడానికి కలిసి వచ్చే వారందరికీ పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వస్తున్న నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషిచేయాలని, వారందరికీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో తేలుకుట్ల హనుమాయమ్మ (19వ డివిజన్ కార్పొరేటర్), సాదు ఉమామహేశ్వరి (23వ డివిజన్ కార్పొరేటర్), వైసిపి జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె మహబూబ్ బాషా (టెంట్ హౌస్ బాబు), ఎస్ కె బాషా (19వడివిజన్ వైసిపి అధ్యక్షుడు), తుమ్మల నాగేశ్వరావు (30వడివిజన్). సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు, సమీర్ బాషా, అరవింద్, ఫిరోజ్ (బడు), శ్రీరాములు, మణికంఠారెడ్డి, సిరా నాగతేజ, అజీజ్, ఒంగోలు శ్రీను, మహమ్మద్ దాదా కరీమ్, వెంకటేశ్వర్లు, తుమ్మల నాగేశ్వరరావు, షేక్ సుభాని, సుబ్బారెడ్డి, షేక్ రసూల్, అడకా వెంకట్రావు తదితరులు ఉన్నారు

## పోలింగ్ అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సాధరణ ఎన్నికలకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, అధర్ పోలింగ్ అధికారులుగా నియమించిన ఉద్యోగు లను అసెంబ్లీ నియోజకవర్గాల కేటాయింపుకు శనివారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్ , మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి



మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని)పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలసి ఎన్ఐసీ పోర్టల్ ద్వారా రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఉత్తర్వులను జనరేట్ చేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని 1915 పోలింగ్ కేంద్రాలలో రిజర్వు

**సమావేశం నిర్వహించిన కలెక్టర్**

సిబ్బందితో కలిపి పీవోలు గా 2300 మంది, ఏపీవోలుగా 2300 మంది, ఓపిఓ లుగా 9200 మంది మొత్తం 13,800 మంది ఉద్యోగులకు విధులు నిర్వహించాల్సిన నియోజకవర్గాలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు, ఎన్ఐసీ డిఐఓ బిమల్ కుమార్, మురళి కృష్ణ పాల్గొన్నారు.

## తెనాలిలో నగదు సీజ్ చేసి ఫ్లైయింగ్ స్క్వాడ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీలలో తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.1,00,000/-ల నగదు, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.66,500/-ల నగదు సీజ్ చేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో ఏప్రిల్ 27 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.2,46,23, 665 /- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## కరోనా బాధిత జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి

**వినుకొండ మేజర్ న్యూస్:** కరోన బాధిత జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కరోన బారిన పడి మృతి చెందిన జర్నలిస్ట్ ఉప్పు మస్తాన్ రావు తృతీయ వర్ధంతి సభ వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత మస్తాన్ చిత్రపటానికి నాయకులు ఘనా నివాళులర్పించారు.

## ఓటరు నమోదు శాతం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలలో సగటు ఓటింగ్ నమోదు శాతం ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువుగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో పరిధిలోని 18 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 68శాతం కంటే తక్కువుగా నమోదైందన్నారు. ఈ సారి ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లోను ఓటింగ్ శాతంను పెంచటానికి అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని, ఓటు హక్కు వినియోగించుకొని వర్గాలను గుర్తించటం జరిగిందన్నారు. వీరిలో ముఖ్యంగా విద్యార్థులైన యువ ఓటర్లు, పరిశ్రమలలో, సహకార రంగాలలో పనిచేసే కార్మికులు, సమాజంలో మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతికి చెందిన ఓటర్లు ఉన్నారన్నారు. మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు ఓటు హక్కు వినియోగించుకునేలా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోని వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటింగ్ రోజు వేతనంతో కూడిన శెలవు ప్రకటించటం జరిగిందని, జిల్లాలోని పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా యాజమాన్యల ద్వారా పరిశ్రమలలో పనిచేసే ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటింగ్ రోజుకు మూడు రోజుల ముందునుంచే అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అత్యవసర పరిశ్రమల మినహా ఓటింగ్ రోజు కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్పోరేట్ సంస్థలలోని ఉద్యోగులను ప్రత్యేకంగా నియమించిన నోడల్ అధికారుల ద్వారా , మొదటి సారి ఓటు హక్కు పొందిన యువత ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమల నిర్వహించటం జరుగుతుందన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

గుర్రపుశాల రామకృష్ణ కుమార్తె వివాహం సందర్భంగా వారి గృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పిడుగురాళ్ల మండలం, పెద అగ్రహారంలో బత్తుల వెంకటేశ్వర్లు గారి కుమారుడి వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ గ్రామ నాయకులతో సమావేశం అయ్యి ఎన్నికల వ్యూహం పై మాట్లాడారు. పిడుగురాళ్ల మండలం చెన్నయ పాలెం గ్రామానికి చేరుకొని, ముందుగా గ్రామ దేవత మద్దిరాలమ్మ గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి గ్రామంలో పర్యటించారు. ఇటీవల టిడిపిలో చేరిన ఎర్రం శ్రీనివాసరావు, మరో 10 కుటుంబాల వారిని కలిశారు. అనంతరం ఎస్సీ కాలనీలో ప్రచారం చేశారు. ఎన్నికలు కొన్ని రోజులే ఉన్నాయని, ప్రతి ఒక్కరూ టిడిపి చేయబోయే మంచిని జనాల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు జరిగే మంచి, సామాన్యుడు సంతోషంగా జీవించే పరిస్థితి, పల్నాడుకి నీటిని తెచ్చుకోవడం వంటి వాటిని ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలు ఎంపీ అభ్యర్థి వెంట పిడుగురాళ్ల మండల పార్టీ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, అత్తోట నరసింహారావు, బండారు శ్రీను, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# విజయా హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : విజయవాడకు చెందిన నాగమణి అనే మహిళకు పెళ్లి తర్వాత 20 సంవత్సరాలకు గాను ఒక్కగాను ఒక మగ బిడ్డ అతి తక్కువ బరువుతో (ఎనిమిది వందల గ్రాముల) పుట్టడం వల్ల పసికందుకు ఊపిరి తీసుకోవడం కష్టంగా మారి ఐసీయూలో ఉంచి నెల రోజులు వైద్యం అందించాలని వైద్య ఖర్చుల నిమిత్తం ఎక్కువ మొత్తంగా ఖర్చవుతుందని అంత స్తోమత తమకు లేదని బిడ్డ తల్లిదండ్రులు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ని సహాయం కోరడం జరిగినది. పసికందు ఆరోగ్య పరిస్థితి హాస్పిటల్స్ సిబ్బంది ద్వారా తెలుసుకున్న విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ బాబు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం హాస్ప టల్ వారికి 20వేల రూపాయల ఆర్థిక సాయం దాతల సహాయంతో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కి అందిం చిన, మెడికల్ ఎమర్జెన్సీ సేవలలో పసికందుల ప్రాణాలు కాపాడుతున్న ప్రతి ఒక్క దాతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ చేశారు.

# దురాశ దుఃఖం కు చేటు మాజీమంత్రి డొక్కా

తుళ్లూరు మేజర్ న్యూస్ : దురాశ దుఃఖానికి చేటు అని ఆ దిశగా నా రాజకీయ ప్రయాణం లో కొన్ని తప్పుడఅడుగులు వేశానని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు శనివారం ఆనవాయితీగా రాజధాని ప్రాంతంలోని వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు టిడిపిలో చేరిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తొలిసారిగా తెలుగుదేశం పార్టీ నేతగా విలేకరులతో మాట్లాడారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుటు ఎమ్మెల్యే లు అంటే కొండలు, గుట్టలు దోచుకునే వాళ్ళు కాదుఅన్నారు. ప్రజా సేవ చేసే వారు కూడా ఉంటారుఅని భావించానని దానికి భిన్నంగా వైసిపి పార్టీలో నాయకత్వం ఉందన్నారు.వైసీపీ లో నేను కోల్పోయిన దాన్ని...ఇప్పుడు టీడీపీ బర్తి చేస్తుందని ఆయన భావించారు. వెనకటి కి ఒక సామెత వుంది.. దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు..గా జగన్ తో నా ప్రయాణం కొనసాగిందని బడుగు బలహీన వర్గాలకు సీనియర్లకు జగన్ తోప్రయాణంబా గుంటుందని అనుకున్న కానీ దానికి భిన్నంగా జగన్మోహన్ రెడ్డి పాలన ఉందని తెలిపారు జగన్మోహన్ రెడ్డితో నా ప్రయాణం నిరాశ కలిగిం చిందని డొక్కా మాణిక్య ప్రసాద్ అన్నారు టీడీపీ లో వున్నపుడు ఎమ్మెల్సీగా వున్నాను...వైసీపీ కి వెళ్లి తరువాత కుడా నాకు అదే పదవి ఇచ్చారుతాడికొం డనాసొంతనియాజకవర్గం అని ఈ ఈ ప్రాంత రైతాంగం బడుగు బలహీన వర్గాల యోగక్షేమాలు నాకు తెలుస అని అన్నారు తాడికొండ నుంచి పోటీ చేయాలని భావించానాని అదే సమయంలో శ్రీదేవిని సమన్వయ కర్తగా ఎందుకు తేసేసారో నాకు తెలియదు. నాకు ఇంచార్జ్ గా ఇచ్చిన కొద్ది రోజుల కె కత్తెర సురేష్ కుమార్ ని ఎందుకు వేశారోకూడా తెలియదు,అని పార్టీ నుండి బయటికి వచ్చామని ఇప్పుడు వారి గురించి మాట్లాడితే అది సరయిన ది కాదన్నారు. నాకు ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వున్నాయి తాడికొండ నియోజకవర్గం తో నాకు బాగా పరిచయాలు వున్నాయి.సమాజంలో నాకుఅంటూ ఒక గౌరవం ఉంది. దాన్ని నేను కాపాడుకోవాలి.వైసీపీ లోచాలా అవమానంగా ఫీల్ అయ్యాను..ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నాది ప్రజా సేవ చేసేవారికి వైసీపీలో స్థానం లేదని అందుకే నాకు ఎమ్మెల్సీ కూడా ఇవ్వలేదనిడొక్కా వ్యాఖ్యానించారు నేను పూర్తిగా రాజకీయ ప్రజాక్షేత్రంలో ఉన్న వాడిని రాజకీయాలతో వ్యాపారాలు చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయాల ద్వారానే ప్రజలకు సేవ చేద్దామని దృక్పథంతో ఉన్న వ్యక్తులకు వైసీపీలో స్థానం లేదన్నారు నన్ను మానసికంగా జగన్మోహన్ రెడ్డి కృంగదీశాడని డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. జగన్మోహన్ రెడ్డితో ఒకసారి నేను కలిసి అవకా శాన్ని కల్పించలేదని సజ్జల రామకృ ష్ణారెడ్డి నన్ను తీవ్రంగా అవమానిం చాడని అన్నారు తప్పని పరిస్తితుల్లో సిగ్గు కోల్పోయి... పార్టీని వీడాను అని ఎస్సీలు అంటే...ఊరికే తిట్టడానికి ఉన్నారా..?అని ప్రశ్నించారు. మాకు ఇచ్చే స్పేస్ మాకు ఇవ్వాలి.. .తిట్టే వాళ్ళు వుంటారు... తిట్టని వాళ్ళు వుంటారు రాజకీయాల్లో అన్ని రకాల మనస్ తత్వాలు కలవారు ఉంటారని నేను ప్రజా సేవకుడుగా ఉండాలని నిర్ణయం నాదని మరొకసారి స్పష్టం చేశారు.అమరావతికి నేను కట్టుబడి వుంటానుఅని .టీడీపీ కి రాజీనామా చేసే నాటికి ...మూడు రాజధానులు ప్రపోజల్ వచ్చింది.. అని ఈ ప్రాంత రైతాంగం న్యాయం చేయాలని ఎప్పుడూ చెప్పానని నా పాత క్లిప్పింగ్స్ అన్ని పరిశీలించాలని మీడియా కు తెలియజేశారు. మూడు రాజధానులకు నేను ఏప్పుడు సపోర్ట్ చేయలేదని స్పష్టం చేశారు రైతునష్టపోకుండాఉండాలి..అమరావతి రైతులకు నేను అండగా ఉంటాను అన్నారు. చంద్రబాబునాయుడు,లోకేష్ నన్ను ఎక్కడపనిచెయ్యమంటే.అక్కడే పనిచేస్తా..టీడీపీ అధిష్టానానికి కట్టుబడి పని చేస్తానాని డొక్కా మాణిక్య వర ప్రసాద్ స్పష్టం చేశారు.

# ముస్లింల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముస్లింల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి విడల రజిని నివాసంలో శనివారం మంత్రి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులు కలిసి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా 400 మంది ముస్లింలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నగరసరావుపేట నియోజకవర్గ పరిశీలకుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో మరెవరికీ సాధ్యం కాని విధంగా కృషి చేశారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన అన్ని అంశాలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులతో పాటు ముస్లిం మైనారిటీల ఆస్తుల రీసర్వే, పరిరక్షణకు తమ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందని వెల్లడించారు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం అందించామని గుర్తుచేశారు. ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజమ్‌లకు రూ.5వేలు గౌరవవేతనాన్ని మంజూరు చేసిన మనసున్న ప్రభుత్వం తమదని వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించకపోయినా సరే.. డిప్యూటీ సీఎం పదవితోపాటు మండలిలో డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులను ముస్లింలకే అందించిన ఘనత తమ నాయకుడు జగనన్నదే



అని తెలిపారు. రెండో అధికార భాషగా ఉర్దూను ప్రకటించామని చెప్పారు. హజ్ యాత్రకు విజయవాడ నుంచే వెళ్లేలా ఎంబార్కేషన్ పాయింట్‌ను ఏర్పాటుచేశామని చెప్పారు. ఏపీ మైనారిటీస్ కాంపొనెంట్ చట్టాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. ముస్లింలకు ఇంకా ఏదో చేయాలనే తలంపుతో జగనన్న ఉన్నారని పేర్కొన్నారు. ముస్లింల ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి కేటాయిస్తామని ఇప్పటికే ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పారని తెలిపారు. ఇంత చేస్తున్న జగనన్నకు ముస్లింలంతా అండగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు ముస్లింల ద్రోహి ముస్లింల ద్రోహి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అని మంత్రి తెలిపారు. ముస్లింల అభ్యున్నతికి ఏమీ చేయలేని బాబు, ఇప్పుడు వారి రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గులాం రసూల్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా చంద్రబాబునాయుడు దాటవేత ధోరణి ప్రదర్శించారని, ముస్లిం సమాజం మొత్తం ఆయన నైజాన్ని వ్యతిరేకిస్తోందని వెల్లడించారు. చంద్రబాబునాయుడుకు వచ్చే ఎన్నికల్లో ముస్లింలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ చెందిన గుంటూరు జిల్లా సెక్రటరీ లియాజ్‌ఖాన్, పట్టణ యూత్ ప్రెసిడెంట్ షేక్ షబ్బీర్, టూటైన్ యూత్ ప్రెసిడెంట్ జియాఉర్‌హక్, పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ షేక్ నూరి, జిల్లా వైస్ సెక్రటరీ షేక్ ఫజల్, టౌన్ వర్కర్స్ ప్రెసిడెంట్ షేక్ కరిముల్లా, టౌన్ జనరల్ సెక్రెటరీ రహముతుల్లా, జిల్లా వైస్ సెక్రెటరీ షేక్ గౌస్, టూటౌన్ హహిళా ప్రెసిడెంట్ నూస్రత్ , జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఫర్జన్, కోశాధికారి షేక్ షరీఫ్, సంయుక్త కార్యదర్శి షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, సహాయ కార్యదర్శి షేక్ ముస్తఫా, టౌన్ వర్కర్ సభ్యులు షేక్ ఖాజా, షేక్ హన్ను, షేక్ రబ్బీర్, సమీర్, టౌన్ యూత్ సభ్యులు ఇర్ఫాన్, వసీమ్, అయూబ్, ఆరిఫ్ మహిళా కార్యదర్శులు, ఫర్హత్, సమీనా తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కి చెందిన ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్ళీ జగనొస్తే.... రాజధాని భూములన్నీ అమ్మేస్తారు!




తుళ్లూరు మేజర్ న్యూస్ : అభివృద్ధి మాట లేని, ఉద్యోగ ఉపాధి అవకాశాల ఊసే లేని, రాజధాని ప్రస్తావన లేని 2024 ఎన్నికల మానిఫెస్టోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. ఆయనకు మానిఫెస్టో అంటే కేవలం పిల్లలు కూడా నొక్క కలిగిన బటన్ నొక్కుడు మాత్రమే అని, అదే భగవత్ గీత అని ఎద్దేవాచేశారు. శనివారం ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన వైకాపా 2024 ఎన్నికల మానిఫెస్టోపై బాలకోటయ్య మండిపడ్డారు. 58 నెలల పరిపాలనలో రెండు లక్షల 72 వేల కోట్లు నవరత్నాల ద్వారా ఇచ్చానన్నదే ముఖ్యమంత్రి చెప్పే సందేశం అని, ఈ సొమ్ము ఎవరిది? ఎలా వచ్చింది? అనే అంశాలను మాత్రం ఆయన దాట వేశారని చెప్పారు. రాష్ట్రంలో ఐదేళ్ళలో లక్షా 20 వేల కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని, ఏటా 2 వేల కోట్ల ఇసుక అమ్మకాలు, ఏటా 50 వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం, దాదాపు 11 లక్షల కోట్ల వివిధ రకాల అప్పుల బరువు మోశామని, వీటి ద్వారా మాత్రమే అరకొర రత్నాలను ఇచ్చారని చెప్పారు. రాబడి మార్గాలను ధ్వంసం చేసి, పోబడి మార్గాలు చెప్పటమే జగన్మాయ అని, అభివృద్ధి ప్రస్తావన లేకుండా డబ్బులు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మళ్ళీ జగన్ అధికారంలోకి వస్తే, హరిశ్చంద్రుడిని నడిబజారులో వేలం వేసి అమ్మినట్లు, రాజధాని కోసం 28,881 మంది రైతులు ఇచ్చిన 34,423 ఎకరాలను గుత్త మొత్తంగా విక్రయించే ప్రమాదం లేకపోలేదని, అమరావతి రైతులు మరిచిపోవద్దని స్పష్టం చేశారు. రాజధాని భవిష్యత్తు ఇప్పటికీ బలిపీఠంపైనే ఉందని తెలిపారు. అధికారమే పరమావధిగా ముఖ్యమంత్రి నవ రత్నాలతో ప్రజలను మాయ చేస్తున్నారని, ఉద్యోగులకు జీతాలు, అంగన్వాడిలకు వేతనాలు, రాజధాని రైతులకు కౌళ్ళు, వృద్ధులకు సకాలంలో పింఛన్లు ఇవ్వకుండా, వేధించిన ముఖ్యమంత్రి పెంపు రత్నాల మానిఫెస్టో ను ఎలా అమలు చేస్తారు? అని ప్రశ్నించారు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్న చందంగా మూడు రాజధానుల మూర?పు నామస్మరణను ముఖ్యమంత్రి మరువలేదని, ఈ దుర్మార్గం రాష్ట్రానికి శాపంగా మారుతోందన్నారు. అమరాతిని ముఖ్యమంత్రి లేకుండా చేస్తే, రాష్ట్రం మూడు రాజధానులకు బదులుగా మూడు రాష్ట్రాలుగా విడిపోక తప్పదని, ప్రత్యేక మధ్యాంధ్ర రాష్ట్ర మహా ఉద్యమాన్ని తామే చేపట్టి తీరుతామని బాలకోటయ్య హెచ్చరించారు.

# విద్యార్థులకు విద్యా ప్రగతి కార్డులు పంపిణీ



గుంటూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సంగడిగుంట లోని జైన్ పబ్లిక్ స్కూల్ నందు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ జరిగింది. విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యా ప్రగతికి సూచికగా నిలిచే ఈ ప్రోగ్రెస్ కార్డులు విద్యార్థులకు అత్యంత కీలకమైనవి. పలు పాఠశాలలు నేరుగా విద్యార్థులకు కార్డులు అందజేయగా, జైన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఎండి .మున్ను ప్రధానోపాధ్యాయులు కనకదుర్గలు తల్లిదండ్రుల సమక్షంలో ప్రోగ్రెస్ కార్డులు అందజేయడం అభినందనీయం. పిల్లల విద్యా ప్రగతిలో ఏమైనా సందేహాలు ఉంటే తల్లిదండ్రులు వాటిని నివృత్తి చేసుకోవడానికి క్లాస్ టీచర్లను సైతం అందుబాటులో ఉంచి ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. తరగతుల వారీగా షెడ్యూల్ ను తయారు చేసి తదనుగుణంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా సక్రమమైన రీతిలో ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు కార్డులు అందుకొని విద్యార్థుల కు తల్లిదండ్రులకు సోమవారం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎండి మున్ను మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతి జైన్ హై స్కూల్ లక్ష్యమని పేర్కొన్నారు.

# విశ్వసనీయతే జగనన్న ఆయుధం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాను కచ్చితంగా చేయగలిగిన వాగ్దానాలే ఇస్తారని, చెప్పినవి ఎన్ని అడ్డంకులు వచ్చినా చేసి తీరుతారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు శ్యామలానగర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో శనివారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసి జగనన్న తన విశ్వసనీయత చాటుకున్నారని తెలిపారు. మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంలా భావించి అమలు చేశారని వెల్లడించారు. మేనిఫెస్టోలో లేనివి కూడా అనేకం అమలు చేశారన్నారు. ఆ ధ్యైర్యంతోనే మీకు మేలు జరిగిందని అనుకుంటేనే తనకు ఓటు వేయమని అడుగుతున్నారని వెల్లడించారు. ఓట్ల కోసం అదనంగా ఒక్క దొంగ వాగ్దానాలు కూడా చేయ లేదని పేర్కొన్నారు. విశ్వసనీయతకు మారుపేరు జగనన్న అని, చెప్పాడంటే... చేస్తాడంతే అనేది జగన్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నినాదంగా మారిందన్నారు. ప్రజల్లో తనపైన ఉన్న నమ్మకాన్ని ఆయన నిలబెటుకున్నారని చెప్పారు. బాబును ఎవరూ నమ్మరుః ఎమ్మెల్యే మద్దాలి గిరి విశ్వసనీయత లేని చంద్రబాబు, పవన్‌లు ఎన్ని వాగ్దానాలు చేసినా, ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా ప్రజలెవరూ నమ్మబోరని ఎమ్మెల్యే మద్దాలి గిరి స్పష్టం చేశారు. జగనన్నకు మోసపు మాటలు చెప్పడం చేతకాదని తెలిపారు. తొలుత ఆమె 36వ డివిజన్ పరిధిలోని శ్యామలానగర్ లో పర్యటిం చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు దుగ్గెంపూడి వెంకట్రామిరెడ్డి, ఉడుముల అప్పిరెడ్డి, షేక్ మియా సాహెబ్, ఇమామ్, వీరాస్వామి, మస్తాన్ వలి, పండు, పొగర్తి కృష్ణ, అంజినాయక్, మహంకాళి బాలయ్య, విజయ్, రాములు, హరి, సుభాని, ఇమాం, దాసు, నరసయ్య, లాజరు, రాజు పాల్గొన్నారు. 28వ డివిజన్‌లో వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్, నర్సిరెడ్డి, రమణారెడ్డి, వినోద్, జూనేశ్వరరావు, సాల్మన్, సాంబశివరావు, సదా, శివారెడ్డి, ధనుంజయరెడ్డి, సుబ్బాయమ్మ, రమాదేవి, పార్వతి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు గౌరవ వేతనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తుందని, అర్హతను బట్టి ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేయిస్తామని .. ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. శనివారం మాచర్ల పట్టణంలోని, నరిశెట్టి కళ్యాణ మండపంలో, నియోజకవర్గ స్థాయి పాస్టర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే మొదటి రెండు మూడు నెలల్లోనే సమావేశం నిర్వహించి పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించే కార్యక్రమం చేస్తామని తెలిపారు. కష్టాల్లో, బాధల్లో ఉన్నవారికి పాస్టర్లు తమ ప్రార్థనలతో, మనోధైర్యాన్ని ప్రోత్సాహాన్ని ఇస్తుంటారని, ఇది వారి ప్రతిరోజు దినచర్యగా సాగుతుందని పేర్కొన్నారు. వారి సూక్తులు, బోధనలు సన్మార్గాన్ని చూపిస్తాయని అన్నారు. ఇదే విధంగా సమాజంలో ఎవరైతే ప్రజలకు మంచి చేస్తారో వారిని ఆశీర్వదించాలని, ప్రజలకు తమ వంతుగా చెప్పాలని పాస్టర్లను కోరారు. వచ్చే ఐదేళ్లలో పార్లమెంట్ వ్యాప్తంగా ఎంపీ నిధులతో దళితులకు 50 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అలాగే దళితులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలబడబోతుందని, గత ప్రభుత్వంలో రద్దయిన 27 పథకాలను పునరుద్ధరణ చేస్తామని, ఇప్పటికే దీనిపై చంద్రబాబు గారు ప్రకటన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమకు మేలు చేసే వాళ్ళని, అభివృద్ధి అభివృద్ధి చేసే వాళ్ళని ఎన్నుకోవాలని, ప్రలోభాలకు లొంగొద్దని అన్నారు. మే 13 వ తారీఖున సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీ విజయానికి తమవంతు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు.

# కళ్ళం ఉపాధ్యాయురాలి కి డాక్టరేట్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:అ గుంటూరు నగర శివారు చౌడవరం కళ్ళ%శీ% హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో ప్రొఫెసర్, కెరీర్ గైడెన్స్ విభాగంలో పనిచేస్తున్న బిందు మాధవికి జె ఎన్ టి యు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం పి ఎచ్ డి రీసెర్చ్ డిగ్రీ ప్రధానం చేశారని కళాశాల డైరెక్టర్ ఎం. ఉమాశంకర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె "ఇన్ ది కాంటెంపరరీ ఇండియన్ ఇంగ్లీష్ లిటరేచర్" అనే అంశం పై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ రీసెర్చ్ డిగ్రీ పూర్తి చేయడానికి పి. అపర్ణ, జె ఎన్ టి యు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, సంచాలకులు గా వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా బిందు మాధవిని కళాశాల డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ బి ఎస్ బి రెడ్డి, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి పి ఎల్ మాధవరావు తదితరులు అభినందించారు.

# రాష్ట్రములో అరాచక పాలన అంతం - ఎన్డీఏ కూటమి పంతం



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ మండలం దామరపల్లి గ్రామములో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు కొరకు ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి శ్రీ తెనాలి శ్రావణ్ కుమారును అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదలకు పది శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇస్తే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం నిర్వీరము చేసింది మద్యపానం నిషేధము హామీ తాకట్టు పెట్టి మద్యంపైనే అప్పులు తెచ్చారు మూడు వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఊసే లేకుండా పోయింది కులము చూడము మతము చూడము ప్రాంతము చూడము అని చెప్పి 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కులాల కుంపట్లు మత విద్వేషాలు ప్రాంతాల మధ్య చిచ్చులు రే పేరు ఉద్యోగాల పెండ్లి సర్కారు హామీ మరిసి ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారు బైబిల్ భగవద్గీత ఖురాన్ తమ మేనిఫెస్టో అని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి అంబరానికి తాకి పేదలకు బిస్కెట్లు ఇచ్చి జగన్ ఇంట్లో బంగారు బిస్కెట్లు పేర్చుకుంటున్నాడు అని భారతీయ జనతా పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సరిపుడి సాంబశివరావు సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కోట సాంబశివరావు, మైనార్టీ మోర్చా గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కే బిలాల్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరుద్ర గోపి, దామరపల్లి భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడు వట్టికూటి మాధవరావు, శ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

# తుళ్లూరులో టిడిపి ప్రచారం ముమ్మురం



తుళ్లూరు మేజర్ న్యూస్. రాజధాని ప్రాంతమైన మండల కేంద్రంలో టిడిపి నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు . తెలుగుదేశం, బిజెపి, జనసేన ,పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గుంటూరఎంపీ అభ్యర్థి చంద్రశేఖర్ ల విజయాన్ని కాంక్షిస్తూ వార్డులలో ప్రజలను ఓట్లను అభ్యర్థిస్తున్నారు. రాజధాని అమరావతి యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకా లతో ప్రజలకు జరిగే మేలు గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గత పాలక ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన విధానాన్ని ప్రజల గమనించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాస రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాట అప్పారావు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి సాంబశి వరావు బండ్ల పట్టాభి రామయ్య జమ్ముల అనిల్ గరికపాటి వెంకటేశ్వర రావు కొల్లి నరేంద్ర జొన్నకూటి ఏడుకొండలు తదితర గ్రామ టిడిపి సీనియర్ నాయ కులు కార్యకర్తలు అమరావతి రైతు ఉద్యమకారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల మద్దతు గుంటూరు తూర్పు కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ కె



గుంటూరు,మేజర్.న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం హుస్సేన్ నగర్ లో ఇప్పుడు నుంచి కన్వెన్షన్ లో %=వీూ ఉాపీూ% కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఓటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ గారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఎంతోమంది ఆర్ఎంపీ లు పిఎంపి లు ఉన్నారని వారికీ అనేక సమస్యలు ఉన్న ప్రభుత్వం పట్టించుకున్న దాకలు లేవని తెలుగుదేశం ప్రభుత్వం వాచక వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని తెలియచేసారు కార్యక్రమంలో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ గారు,డా. కృష్ణ మూర్తి, డా. షేక్ బాబు, ఉమా శంకర్,రాజా కుమారి, శివరామకృష్ణ, సత్తార్, శేషు, నరసింహారావు, ప్రెసన్న దేవి తదితరులు పాల్గొన్నారు

# 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం - ఏ లక్ష్మీ కుమారి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఏ లక్ష్మీకుమారి తెలిపారు. ఎన్నికల కమీషన్ వారి నిబంధనల మేరకు, ప్రభుత్వ సెలవు దినములలో ఉపసంహరణ చేయుటకు అవకాశం లేనందున, నామినేషన్లను ఉపసం హరించదలుచుకోనే వారు ది.29-04-2024 న ఉదయం 9 గంటల నుండి మ.3 గంటల లోపు సంబంధిత ప్రొఫార్మాలో రిటర్నింగ్ అధికారి వారికి దాఖలు చేయవచ్చునని ఆమె తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటి ప్రకటించటం జరుగుతుందని ఆమె తెలిపారు.

# వైకాపా గంజాయి ప్రభుత్వం - చర్చకు నే సిద్ధం






గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : '151 సీట్లు ఇచ్చి పాలన చేయమంటే, గంజాయి సరఫరా చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. జగన్ ప్రభుత్వపు అవినీతిపై చర్చకు నేను సిద్ధం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. గుంటూరులోని తూర్పు నియోజకవర్గంలో పెమ్మ సాని చంద్రశేఖర్ గారు శనివారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 50, 51, 52, 53, 54, 55, 56 డివిజన్లలో నియోజ కవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి పెమ్మసాని గారు పర్యటించారు. ప్రచారంలో పలు నివాసాలు వస్త్ర వాణిజ్య వ్యాపార సంస్థలను ప్రజలను ఆయన కలుసుకుంటూ ప్రచారం కొనసాగించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ, పలు వివరాలను సేకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పెమ్మసాని చంద్రశేఖర్ గారు: ఈ జన ప్రభంజనాన్ని చూస్తుంటే టిడిపి స్వీప్ చేస్తుందని స్పష్టమవుతుంది. రాజధానిని బాగు చేయమని కోరితే జగన్ గంజాయిని పెంచి పోషించారు. 2019కి ముందు జగన్ బ్రాండ్ల నాసిరకం మద్యం ఎక్కడైనా కనిపించిందా? రాజధాని ఎక్స్ప్రెస్, బూమ్ బూమ్, ప్రెసిడెంట్ గోల్డ్, పవర్ స్టార్ అంటూ ఎప్పుడూ వినని పేర్లతో మద్యం బ్రాండ్లు ప్రజలపైకి వదిలారు. ఎమ్మెల్యే బంధువులు బందిపోట్లు మాదిరిగా నియోజకవరాన్ని దోచుకు న్నారు. జగన్ ప్రభుత్వపు అవినీతిపై నేను చర్చకు సిద్ధం, రావడానికి మీరు సిద్ధమా? పదేళ్లుగా ఎప్పుడైనా ఈ వీధుల్లో, సందుల్లో ఎమ్మెల్యే తిరిగా రా? కృష్ణానది పక్కనే ఉన్నా, నీటి సౌకర్యాలు అం దుబాటులో ఉన్నా గుంటూరుకు ఎందుకు నీరు అందించలేకపోతున్నారు? ఈ అసమర్థ పాలనలో రాజధాని లేదు, ఒక పరిశ్రమ లేదు, ఇక విద్యా ర్థులకు ఉపాధి ఎక్కడ నుంచి వస్తుంది? మళ్లీ లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పు కుం టున్నా రు. వాలంటీర్ల పేరుతో రూ. 3-5 వేలు ఇచ్చినంత మాత్రాన ప్రజల కడుపు నిండుతుందా? ఉపాధి అంటే నెలకు రూ. 30-40 వేలు దాకా సంపాదించుకో గలిగే అవకాశాలు కల్పిం చాలి. నా శక్తి మేరకు ప్రజలకు మేలు చేస్తానే తప్ప ఎవరి కష్టాన్ని దోచుకోవాల్సిన పని లేదు. నసీర్ అహ్మద్: ప్రజలు ఇచ్చిన అవకా శాన్ని సద్వినియోగపరచ కపోగా, పేదల వ్యతిరేక ప్రభుత్వంగా మార్చిన నాయకుడు ఈ జగన్మోహన్ రెడ్డి. ఎక్కడ చూసినా అరాచక పాలన చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. సంక్షేమం పేరిట పేదల జేబులకు చిల్లు పెట్టారు. ఈ పర్యటనలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నేరెళ్ల సురేష్ కుమార్, నగర టిడిపి అధ్యక్షుడు దేగల ప్రభాకర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర వర్మ, 51వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి, ముస్లిం నాయకుడు సయ్యద్ ముజీబ్ తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ నవరత్నాలు ప్లస్ - (2024 మేనిఫెస్టో)



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర భవిష్యత్ పై తన విజన్ తో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టోను సీఎం జగన్ నేడు ప్రకటించారు. 'మీ కలలు, నా పథకాలు' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందించిన 'నవరత్నాలు ప్లస్' మేనిఫెస్టోతో వచ్చే ఐదేళ్లలో ప్రతి ఒక్కరి జీవితం మరింత మెరుగుపడుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ మేనిఫెస్టో అంటే మాకు పవిత్ర బైబిల్, ఖురాన్ మరియు భగవద్గీత తో సమానం అని పేర్కొంటూ.. 'నవరత్నాలు ప్లస్' మేనిఫెస్టో అమలుపై ప్రమాణం చేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసినట్లు వివరించారు. 2024 మేనిఫెస్టోలో కూడా 'నేను చేయగలిగినది మాత్రమే చెబుతున్నట్లు వివరించారు. మేనిఫెస్టో ప్రకటించి అమలు చేయలేని ముఖ్యమంత్రిగా తాను చరిత్రలో ఉండకూడదని భావిస్తున్నట్లు ఇచ్చి మాట నిలబెట్టుకుని చరిత్రలో హీరోగా నే నిలవాలి అనుకుంటు న్నట్లు పేర్కొన్నారు.

మహిళా సాధికారత

జగనన్న అమ్మ ఒడి ప్రతి ఏటా చెల్లిస్తున్న మొత్తం రూ. 15,000 నుంచి రూ. 17,000కి పెంపు 'ప్రతి తల్లి తన పిల్లలను పాఠశాలకు పంపేందుకు ఆర్థిక భరోసా అందిస్తూ వచ్చే ఐదేళ్లలో రూ. 85,000 లబ్ధి. వైఎస్ఆర్ చేయూత కింద 45-60 సంవత్సరాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్క చెల్లెమ్మలకు అందుతున్న లబ్ధి రూ.1.5 లక్షలకు పెంపు. వచ్చే ఐదేళ్లలో నాలుగు విడతలుగా మరో రూ.75,000 లబ్ధి. వైఎస్ఆర్ కాపు నేస్తం లబ్ధి రూ.1.2 లక్షలకు పెంపు. కాపు నేస్తం కింద వచ్చే ఐదేళ్లలో అక్క చెల్లెమ్మలకు మరో రూ.60,000 లబ్ధి. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద అక్క చెల్లెమ్మలకు అందించే లబ్ధి రూ.1.05 లక్షలకు పెంపు. ఆర్థికంగా వెనుకబడిన తరగతు లకు నాలుగు విడతల్లో అదనంగా రూ.60,000 లబ్ధి వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకాలు యథాతథంగా కొనసాగుతాయి.

**రైతన్నల కోసం**

ప్రతి రైతు కుటుంబానికి ఐదేళ్లలో రూ. 80,000 లబ్ధికి హామీ. వైఎస్ఆర్ రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.13,500 నుంచి రూ.16,000కి పెంపు వైఎస్సార్ ఉచిత పంట బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, మరియు రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు.

**యువతకు నైపుణ్య శిక్షణ**

తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీ, 26 జిల్లాల్లో స్కిల్ కాలేజీలు, 175 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు మన యువతను ఉద్యోగ మార్కెట్ లో రాణించేలా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించనున్నారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో భాగంగా ఇంటర్న్‌షిప్ సమయంలో బాలురకు రూ. 2500 మరియు బాలికలకు రూ. 3,000 స్టైఫండ్ గా చెల్లింపు. యువత కోసం స్టార్టప్ హబ్ మరియు ఇంటర్నేషనల్ VC మెంటర్‌షిప్ సెల్‌ను ఏర్పాటుకు చర్యలు UPSC తరహాలో గ్రూప్ 1 మరియు గ్రూప్ 2 పోటీ పరీక్షల కోసం నోటిఫికేషన్ల ప్రకటన. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన.

**రివల్యూషనరీ గవర్నెన్స్**

వైఎస్సార్ పెన్షన్ కానుక నెలకు రూ.3000 నుండి రూ.3500కి పెంపు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు మరియు రూ. 25,000 లోపు వేతనం అందుకునే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలను నవరత్నాల. పథకాలకు అర్హత.

**నాణ్యమైన విద్య**

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన, విద్యా కానుక, జగనన్న గోరుముద్ద వంటి విప్లవాత్మక పథకాలు మరియు ట్యాబ్ పంపిణీ, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఇంగ్లిష్ మీడియం పాఠ్యాంశాల కొనసాగింపు మన బడి నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మరింత అప్‌గ్రేడ్ చేయడం.

# నసీర్ సమక్షంలో వైసిపి నుండి టిడిపిలోకి పలువురు చేరిక





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మోహమ్మద్ నసీర్ సమక్షంలో వైసీపీ నుండి టీడీపీ లో చేరిన రామిరెడ్డి తోట వైసీపీ నాయకులు గుంటూరు తూర్పు నియోజకవర్గం 5 డివిజన్ రామిరెడ్డి తోట ప్రాంతంలో వేమరాలు నాగమల్లేశరావు, క్రైస్తవరావు, లాదర్, డివిజన్ అధ్యక్షులు చిలక వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు %మీాూ% అభ్యర్థి మొహమ్మద్ నసీర్ సమక్షంలో వైసీపీ నుండి టీడీపీ లో చేరిన 80 కుటుంబాలు వారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ గారు , వెంకట కోటయ్యా, మల్లీ ఖార్జున, వెంకటేశ్వరరావు, పెద్ద ఏసు, అశోక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెదేపా పార్టీ పరిస్థితిపై మన్నవ.తో చర్చించిన చంద్రబాబు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నారా చంద్రబాబు నాయుడు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ గని హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి పిలిపించుకొని తాజా రాజకీయాలపై చర్చించిన చంద్రబాబు నాయుడు . ఈ సందర్భంగా చంద్రబాబు మన్నవ మోహన కృష్ణ గారితో ఎన్నికలు గురించి, పలు అంశాల మీద చర్చించారు. చంద్రబాబు మోహన కృష్ణ తో మాట్లాడుతూ "ఇప్పటి వరకు నువ్వు తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో పనిచేసావు, పార్టీ కోసం అన్ని విధాలుగా అండగా ఉండి కష్టపడి పనిచేసావు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చెయ్యాలని సూచించారు. మన్నవ మోహన కృష్ణ రాజకీయ భవిష్యత్తును తాను చూసుకుంటానని, తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే సముచిత స్థానాన్ని కలిపిస్థానని చంద్రబాబు నాయుడు మన్నవ మోహనకృష్ణ కి భరోసా ఇచ్చారు.

# సందూరి బ్రహ్మయ్య ఆచారి కి గౌరవ డాక్టరేట్



గుంటూరు, మేజర్ న్యూస్ : విశ్వ కర్మ వాస్తు సిద్ధాంతాలను నేటి తరానికి అందించ డానికి గత నలభై ఐదు సంవత్స రాల నుంచి కృషి చేస్తున్న. విశ్వ కర్మ వాస్తు ప్రకాషిక గ్రంథ కర్త ,ప్రముఖ వాస్తు సిద్ధాంతి సందూరి బ్రహ్మయ్య ఆచారి గౌరవ డాక్టరేట్ అందు కున్నారు. ఆసియా కల్చరల్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ. మరియు స్ఫూర్తి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యములో హైద్రాబాద్ లో తెలంగాణ సరస్వతి పరిషత్ లో డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమము జరిగింది. ఈ కార్య క్రమములో వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులను గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. ఈ కార్య క్రమములో గుంటూరు కి చెందిన సంధూరి బ్రహ్మయ్య ఆచారి కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జాన్ డేవిడ్ మాట్లాడుతూ అంత రించి పోతున్న పురాతన విశ్వకర్మ వాస్తు సిద్ధాంతాలను నేటి తరానికి అందించారని సందూరి బ్రహ్మయ్య ఆచారి నీ కొనియాడారు. సంధూరి బ్రహ్మయ్య ఆచారి మీడియాతో మాట్లాడుతూ నలభై ఐదు సంవత్సరాల నుంచి విశ్వ కర్మ వాస్తు సిద్ధాంతాలను సమకూర్చి. విశ్వ కర్మ వాస్తు ప్రకాషిక గ్రంథ గా రాసి ముద్రించి నేటి తరానికి అందించడం., గౌరవ డాక్టరేట్ అందుకోవడం చాలా ప్రోత్సాహ కరంగా ను,సంతోషంగా వుందని అన్నారు

# అంబటి మురలీకృష్ణ మహానటుడు.. ధూళిపాళ్ల

పొన్నూరు మేజర్ న్యూస్ : సత్తెనపల్లిలో అన్న అధికారాన్ని అడ్డంపెట్టుకొని పెత్తనం చెలాయించిన అంబటి మురళీ సేవ చేసేందుకే వచ్చానంటూ ప్రజలకు కల్లబొల్లి మాటలు అంబటి మురళీ గత చరిత్రను ప్రజల ముందుంచుతామన్న పొన్నూరు టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ .మన పొన్నూరు నియోజకవర్గానికి వచ్చిన వైసీపీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ.. పైకి మాత్రం నేను అమాయకుడిని.. నాకు రాజకీయాలు కొత్త.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానంటూ ప్రచారం చేసుకుంటున్నా అతని నిజస్వరూపం వేరే ఉందని పొన్నూరు టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. పొన్నూరులో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూసేవ అనే ముసుగులో పొన్నూరు వచ్చి ప్రజలను నమ్మిస్తున్న మురళీకృష్ణ నటనకు ఆస్కార్ కంటే పెద్ద అవార్డే ఇవ్వొచ్చని ఆయన పేర్కొన్నారు .తనను తాను ఓ గొప్ప సేవా మూర్తినని. రాజకీయాల్లోకి ఇప్పుడే వచ్చి ప్రజలకు సేవ చేసుకుంటానని తెగప్రచారం చేస్తున్న అంబటి మురళీ కృష్ణ గురించి నిజాలు ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. తాను రాజకీయాలకు కొత్త చెప్పుకునే



మురళి కృష్ణ, 2019లో సత్తెనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అతని అన్న అంబటి రాంబాబు తరపున డమ్మీ నామినేషన్ వేసింది వాస్తవం కాదా..? వైసీపీ తరపున ఎన్నికల ప్రచారం చేసిన మాట నిజం కాదా..? గత ఎన్నికల ముందు నుంచే వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. అక్కడ వైసీపీ నాయకుడిగా చెలామణీ అయింది నిజం కాదా..? జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నది నిజం కాదా..?" అని ప్రశ్నించారు.

**సత్తెనపల్లిలో రాజ్యాంగేతరశక్తిగా వ్యవహరించలేదా..?**

సత్తెనపల్లి నియోజకవర్గంలో అన్న అంబటి రాంబాబు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అక్కడ రాజ్యాంగేతర శక్తిగా మారి అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్నారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. అన్న మంత్రి అయిన తర్వాత అక్కడ డిఫ్యాక్టో మంత్రిగా మారలేదా..? నీ అన్న పదవిని అడ్డం పెట్టుకొని అపర మితమైన అధికారా లు చెలాయించ ˇలేదా.? ప్రజలను, వ్యాపారులను, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను వేధింపులకు గురిచేయ లేదా..? అని ధూళిపాళ్ళ నరేంద్ర నిలదీశారు.

**మాదాల గ్రామంలో సైకిళ్ల పంపిణీ**

సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "రాజన్న బడి బాట" పేరుతో టీడీపీ ప్రభుత్వం తెచ్చిన సైకిళ్లను డిప్యూటీ డీఈవో కృష్ణారావు, హెచ్ఎ. పేరుపోగు రమేష్ తో కలిసి అంబటి మురళీకృష్ణ పంపిణీ చేసిన వైనాన్ని దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వివరించారు. పొన్నూరు వచ్చి నేను బుద్ధిమంతుడినంటూ మోసం చేస్రానున్న రోజుల్లో అంబటి అవినీతి చిట్టాను, దోపిడీ పర్వాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఓట్ల కోసం, అధికారం కోసం ఇక్కడి వచ్చి మామాటలు చెప్తే నమ్మి మోసపోవడానికి పొన్నూరు ప్రజలు అమాయకులు కాదని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్పష్టం చేశారు.

# 29న జరిగే వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను జయప్రదం చేయండి... అంబటి మురళీకృష్ణ



పొన్నూరు మేజర్ న్యూస్ : ఈనెల ఇన్ని 29న పొన్నూరులో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను జయప్రదం చేయాలని పొన్నూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఐలాండ్ సెంటర్లో ఈనెల 29న సాయంత్రం మూడు గంటలకు జరిగే వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం , వార్డుల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సభకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.




## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్.జి



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గన్నవరం,మతుకుమల్లి, కంభంపాడు,రాయవరం, జమ్మలమడుగు గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను శ్రీ ఎస్పీ గారు సందర్శించి అక్కడ భద్రతా ఏర్పాట్లు పరిశీలించి పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా అక్కడ ప్రజలతో మాట్లాడారు, గతంలో అక్కడ జరిగిన వివిధ సంఘటనల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఓటు హక్కు విలువలను గురించి వివరించారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 9440796184 నెంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఒడియా రాజుల ఆత్మీయ సమావేశం



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఒడియా రాజుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యుల డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం, దేవేల రేవతి, పలువురు ఒడియ రాజుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మాచర్లలో వైసీపీ ఎన్నికల ప్రచారం



మాచర్ల మేజర్ న్యూస్

మాచర్ల మండలం లచ్చుంబావి తండా, అచ్చమ్మకుంట తండా గ్రామాలలో శనివారం పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.







# మాట ఇస్తే నెరవేర్చే నాయకుడు జగన్

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్

నెరవేర్చగల హామీలనే ప్రకటిస్తాడని, మాట ఇస్తే నెరవేర్చే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని , చంద్రబాబు మాయమాటలను, ఉత్తిత్తి హామీలను నమ్మి మోసపోవద్దని అని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు, నియోజకవర్గ వైయస్సార్సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల పంచి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించాలని ఆయనఅభ్యర్థించారు . అంబటి కి గ్రామంలో ఘనస్వాగతం లభించింది. యువకులు, మహిళలు , వృద్ధులు అపూర్వరీతలో ఎదురేగి స్వాగతం పలికారు. మహిళలు హారతి పట్టారు. ఆప్యాయత కనబరిచారు. ఈ సందర్భంగా అంబటి ఇంటింటికి తిరుగుతూ ఈ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ఇవి భవిష్యత్తులో కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. నియోజకవర్గంలో నన్ను , నరసరావుపేట పార్లమెంటు పరిధిలో అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలన్నారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకే వేసి మమ్మల్ని దీవించాలని కోరారు . స్థానికల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, నాయకులు ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి యం.వెంకటేశ్వర్లుకు అభినందనలు

నరసరావుపేట, మేజర్‌న్యూస్



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పల్నాడు జిల్లా విద్యార్థులు మంచి ఉత్తీర్ణత పలితాలు సాధించి, జిల్లాను సముచితమైన స్థానంలో నిలిపిన సందర్భంగా నరసరావుపేట పరిసర ప్రాంతాలలో ఉన్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అందరూ కలిసి జిల్లా విద్యాశాఖాధికారి యం.వెంకటేశ్వర్లుని కలసి అభినందనలు తెలియజేసారు. అలాగే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒక స్నేహ పూర్వక వాతావరణంలో మీరు నేరుగా వచ్చి సమస్య నాకు తెలియజేయండి అని చెప్పి వెంటనే సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఉన్న అధికారి మాజిల్లాకు రావడం మా అదృష్టం అని ప్రశంసించారు. గడచిన పది పరీక్షల నిర్వహణ మరియు మూల్యాంకనం విధుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విధుల్లో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా సౌకర్యాలు ఏర్పాటుచేసి తనదైన శైలిలో సున్నితంగా చక్కగా నిర్వహించారు అని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొని విశేష కృషి చేసి విధులు నిర్వహించిన పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మోహీద్దీన్ సాహెబ్, బి.యం. సుబాని, వెంకట్రావు, గోవిందా రాజులు, శ్రీ వర ప్రసాద్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరసరావుపేట శాసనసభ్యులు డా॥గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని జరిగిన పలు వివాహ మహోత్సవ వేడుకలలో గౌరవ శాసనసభ్యులు డా?? గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గారు మరియు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను పార్టీ నాయకులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించి వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేద కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ మరియు వార్డ్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాచవరం, మేజర్ న్యూస్

వాటర్ లో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలనీ మాచవరం ఎస్సై అమీరుద్దీన్ అన్నారు. మాచవరం మేజర్ గ్రామపంచాయతీలో బ్రహ్మంగారి గుడి పరిసర ప్రాంతంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓటు హక్కును డబ్బుకు, అమ్ముకోకూడదని, నిజాయితీగా ఓటు వేసి మం చి నాయకుడిని ఎన్నుకోవచ్చని ఆయన అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రశాంతమైన వాతా వరణం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఓటర్లు ఎవరికి భయప దకుండా తమ అమూల్యమైన ఓటుని వినిగించుకోవచ్చునని ఆయన సూచించారు.

## మాచర్ల ఎమ్మెల్యే ఈసారి కూడా పీఆర్కెనే: ఎద్దుల ప్రసాద్

మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్



మాచర్ల నియోజకవర్గం లో ఈసారి కూడా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుస్తాడని వైఎస్ఆర్సిపి నాయకుడు ప్రసాద్ అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాలుగు సార్లు గెలుపొంది నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ప్రతి కుటుంబానికి ఏ సమస్య వచ్చినా అండగా ఉన్నారని, ఆరోగ్యం బాగోలేని ఎంతోమంది ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తాను స్వయంగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం అందించిన మంచి మనిషి పి ఆర్ కె అన్నారు. అంతేకాకుండా సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు బాగా నచ్చాయని ఈరోజు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంకా బాగుంది అని ప్రజలందరూ మరలా మాచర్ల నియోజకవర్గం లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే కావాలని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు అని అన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి లేదు: జీవీ

వినుకొండ, మేజర్‌న్యూస్

విశ్వసనీయత అన్న మాటే ఏ కోశానా లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో గురించి మాట్లాడే అర్హతే లేదని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు మీడియా సమావేశం లో అన్నారు.మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి.క్వార్టర్ సీసా రూ.200 చేసింది చాలక మళ్లీ ఏ మొహం పెట్టుకుని మరో మోసాల చిట్టాతో ప్రజల్ని వంచించాలని చూస్తున్నారని మండి పడ్డారు.జే బ్రాండ్ల పేరిట నాసిరకం మద్యం సరఫరా చేసి 35 లక్షలమందిని ఆస్పత్రి పాలుచేసిన దుర్మార్గుడు, వేలమంది అమాయకుల ప్రాణాలు తీసిన ఖూనీకోరు జగన్ అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి జగనాసుర రక్తచరిత్ర కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరంవారు మాట్లాడుతూ రాబోయే 15 ఏళ్ల మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన పనికిమాలిన వ్యక్తి విలువల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల బెల్టు షాపులు నడుపుతూ ప్రజల కష్టార్జితాన్ని జలగలా పీల్చుతున్నారని మండిపడ్డారు. ప్రతి బిడ్డకు అమ్మఒడి ఇస్తానని చెప్పి మాట తప్పారుని, ఏటా లబ్ధిదారులను తగ్గిస్తూ వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు జీవీ. ఇచ్చిన కొద్దిమందికీ ఒకేదాది ఎగ్గొట్టారని అన్నారు. అదే సమయంలో దేశంలో చెత్త మీద కూడా పన్ను వేసిన ఏకైక చెత్త పాల కుడు జగన్‌రెడ్డే అని తెలిపారు. రూ.3 వేల పింఛన్ ఇస్తామని చెప్పి, ఏడాదికి రూ.250 చొప్పున ఐదేళ్లకు వెయ్యి పెంచి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపు రాజకీయ లబ్ధి కోసమే అబద్ధాలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని..



సొంతచెల్లిపైనా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసేస్థాయికి జగన్ దిగజారారన్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి, చెల్లిని మోసం చేసిన వ్యక్తికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు ఉందా అని ప్రశ్నించారు. నవరత్నాల పేరుతో నయవంచన చేశారని మండిపడ్డారు. పేద గృహనిర్మాణం పైనా జగన్ అలానే వంచించారన్నారు జీవీ. హౌసింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 5 రూపాయ లైనా ఎందుకు ఇవ్వలేక పోయారు? 5సంవత్సరాల్లో 30లక్షల ఇళ్లు కట్టిస్తామని 3 వేలు కూడా కట్టని అసమర్థ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ఒక్కొక్క ఇంటింటికీ రూ. 5 లక్షల ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేక పోయారని ప్రశ్నించారు. తెలుగు దేశం ప్రభుత్వం రాగానే ఇల్లు లేని పేదలందరికీ రోడ్లు సకల సౌకర్యాలు కల్పించే 2 సెంట్ల చొప్పున ఎన్టీఆర్ కాలనీలు ఏర్పాటు చేస్తామన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా ఈ పేదల ఇళ్ళను కూడా దోపిడీకి మార్గంగా మలుచుకున్న గజదొంగ అని ఆరోపించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేదలకు సెంటు భూమి దగ్గర కూడా మోసం చేశారని ధ్వజమె త్తారు జీవీ. ఊరుకు ఏడు కిలోమీటర్ల దూరంలో కొండల్లో, గుట్టల్లో ఆయన భూమి కొంత ఉంటే పక్కన ప్రభుత్వ భూమి కూడా కబ్జా చేసి అమ్మేశారన్నారు. ఆ భూమి 5వేలమంది పేదలకు సెంటు చొప్పున అంటగట్టారన్నారు. 4 లక్షలు ఎకరం ఉన్నచోట 18 లక్షల చొప్పున 100 ఎకరాలు అమ్మి 18 కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని విమర్శించారు. బొల్లా ఏమో హైవే పక్కన భూములు తీసుకుని, పేదలకు మాత్రం కొండల్లో తనకు పనికిరాని భూములు అంటగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు జీవీ. అదే రూ. 18 లక్షలు పెట్టి ఆ పేదలకు హైవే పక్కనే ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని నిలదీశారు. ఎమ్మెల్యే బొల్లా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు, పసుపులేరు వంతెన వద్ద ఆక్రమించిన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి మొత్తం 60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి పేదలకు రెండు సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చి ఎన్టీఆర్ కాలనీ వేస్తానన్నారు. రైతులకు పాసు పుస్తకాలు ఇవ్వడానికి రూ.10 వేలు, రూ.20 వేలు వసూలు చేశారని మండిపడ్డారు. బొల్లా కుమారుడు వెళ్లి వసూలు చేసుకోవడం.. పావలా వంతు తహసీల్దార్‌కు, ముప్పావులా వంతు దోచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే బొల్లా ఎక్కడ రోడ్డు వేస్తే అక్కడ భూములు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్నట్లేనని ధ్వజమెత్తారు. ముందుగా భూములు కొనడం... తర్వాత ప్రభుత్వ నిధులతో రహదారులు వేసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజా కోర్టులో ఎమ్మెల్యే బొల్లాకి శిక్ష తప్పదని హెచ్చరించారు. బొల్లాని 40 వేలకుపైగా మెజార్టీతో చిత్తుచిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే బొల్లా చివరకు సొంత పార్టీ కార్యకర్తలను మోసం చేసిన నీచుడని దుయ్యబట్టారు. ఇదే సమయంలో ముస్లింలకు 4% రిజర్వేషన్లు తీసేస్తారని సోషల్ మీడియాలో వైకాపా దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ముస్లింలకు 4% రిజర్వేషన్లు కొనసాగిస్తామని చంద్రబాబు అనేక సందర్భాల్లో హామీ ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట మీద ఉంటారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఉండాలని చెప్పిందే చంద్రబాబు అన్నారు జీవీ. ఎన్డీయే ప్రభుత్వంలో గతంలోనే ఇమామ్‌లు, మౌజమ్‌లకు మొదట జీతాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనశెన నియోజకవర్గ సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ , బిజెపి మేడా రమేష్ ,జనశెన,టిడిపి నాయకులు జరపాల గోవింది నాయక్,మీసాల మురళి కృష్ణ యాదవ్,పళ్ళమేశాల దాసయ్య ,రాపార్ల గోవింది నాయక్,తదితరులు పాల్గొన్నారు

## వైసీపీని వీడి 15 కుటుంబాలు టిడిపిలో చేరిక



మాచవరం ,మేజర్ న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాచవరం మండలం వేమవరం గ్రామంలోని ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుగు చెంది, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి శనివారం గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరటం జరిగింది.

**పార్టీలోకి చేరిన వారు**

గల్లా ప్రభుదాసు, గల్లా ఎలిసా, గల్లా ఆరోను, గన్నెపొంగు జేమ్స్, కుక్కల మరియదాస్, మీసాల సామేలు, కుక్కల లాజరు, మీసాల మరియదాసు, గల్లా మరియబాబు, గల్లా జేమ్స్, బరిగల పెద్ద ఎలమంద, కుక్కల ఇమ్మానుయేల్, బాసిపొంగు రూబేను,మొత్తం 15 కుటుంబాలు వై ఆనందరావు, గల్లా నాగేశ్వరరావు, గల్లా ఆదాం ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి టి.డి.పి. పార్టీలో చేరటం జరిగింది.ఈ కార్యక్రమంలో పి పుల్లయ్య, కొలగాని శివ, గొల్ల గంగాధర్ రావు, సైదా వలి. తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకల్లో లీలావతి



నూజండ్ల మేజర్‌న్యూస్

మండలంలోని గురుప్ప నాయుడుపాలెం గ్రామం నందు భవనాశీవారి వివాహవేడుకల్లో పాల్గొన్న వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి వారితో పాటు మండల నాయకులు,గ్రామ సర్పంచి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తాం



మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్

అర్హులైన పాస్టర్లందరికీ గౌరవ వేతనం అందిస్తామని ఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన పాస్టర్ల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు చాలా సమస్యలతో ఎన్నో ఇబ్బందులతో పాస్టర్ల వద్దకు వస్తారని వాళ్లకి మనోధైర్యం కలిగించి సన్మార్గమును నడిపించేందుకు పాస్టర్లు కృషి చేయాలన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామన్నారు. ఎన్డీఏ కూటమి మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడు తూ రాష్ట్రంలో పాస్టర్లపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రార్థనా మంది రాల ఆదునీ కరణకు, సమాధి తోటలకు ప్రహరీ గోడ నిర్మాణానికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంగులూరు అంజయ్య,కొమెర దుర్గారావు,పేరువాల పుల్లారావు, ఎనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి,యాగంటి మల్లి కార్జున రావు,మాచర్ల ఏసోబు, పాస్టర్లు పేరువాల ఆనందరావు, మాగులూరి చంద్రపాల్,మామిడి ఐజక్,ఆలేటి జోసెఫ్,మాచర్ల రవి,పోలేపల్లి లాజర్,ఎండూరి రవి,ఎండూరి ఏసుదాస్, రాయి నూతల చంద్రయ్య, మాగులూరి మార్కు, ఆలేటి వెంకయ్య,సుందర్ రావు,వాసు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల మద్దతు గుంటూరు తూర్పు కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ కె

గుంటూరు,మేజర్.న్యూస్

గుంటూరు తూర్పు నియోజకవర్గం హుస్సేన్ నగర్ లో ఇప్పుడు నుంచి కన్వెన్షన్ లో RMP & PMP కమ్యూనిటీ పారా మెడికల్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఓటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ గారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఎంతోమంది ఆర్ఎంపీ లు పిఎంపి లు ఉన్నారని వారికీ అనేక సమస్యలు ఉన్న ప్రభుత్వం పట్టించుకున్న దాకలు లేవని తెలుగుదేశం ప్రభుత్వం వాచక వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని తెలియచేసారు కార్యక్రమంలో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ గారు, డా. కృష్ణ మూర్తి, డా. షేక్ బాబు, ఉమా శంకర్,రాజా కుమారి, శివరామకృష్ణ, సత్తార్, శేషు, నరసింహరావు, ప్రెసన్న దేవి పాల్గొన్నారు.

## జీవి విస్తృత ప్రచారం

వినుకొండ, మేజర్‌న్యూస్



నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం,జయంతిరామపురం గ్రామం నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకుంటున్న వినుకొండ నియోజకవర్గ టీడీపీ - జనసేన- బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు మరియు జంగా కృష్ణమూర్తి మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ - జనసేన -బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రులపై జగన్ రెడ్డి ప్రభుత్వం వేధింపులు మానుకోవాలి: జీవీ





వినుకొండ, మేజర్‌న్యూస్

ప్రవాసాంధ్రులపై జగన్ రెడ్డి ప్రభుత్వం వేధింపులు మానుకోవాలని వినుకొండ కూటమి అభ్యర్థి జీవి ఆంజ నేయులు డిమాండ్ చేశారు.తెలుగుదేశం కూటమి తరపు న గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారని ఎన్నారైలపై దుష్ప్ర చారం చేయడం, కొందరిపై కేసులు పెట్టడం, దాడులకు ప్రయత్నించడాన్ని హేయమైన చర్యలుగా పేర్కొన్నారు. మాతృభూమిపై అభిమానంతో,రాష్ట్ర భవిష్య త్‌పై బాధ్యతతో కదిలి వస్తోన్న వారిని అడ్డగించడం , అప్రతిష్టపాలు చేయాలని చూడడం దారుణమన్నారు. శనివారం స్థానిక ఈపూరు, శావల్యా పురం మండలాల నుంచి 16 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈపూరు మండలం అగ్నిగుం డాల నుంచి 13 కుటుంబాలు, శావల్యాపురం నుంచి 3 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వారందరికీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు.ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ 175 నియోజ కవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేయడా నికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఎన్నారైల చొర వను అభినందించా రు. ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వంలో వారికి సముచిత గౌరవం ఉంటుందని, వెనకబడిన ప్రాంతాలో అభివృద్ధి వారి సహాయ, సహకా రాలు తీసుకుంటామని తెలిపారు జీవీ. అనం తరం మాట్లాడిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అవినీతి, అహం కారం తలకెక్కిపోయిన వైకాపా అరాచక ప్రభు త్వంలో ఏ వర్గానికి కనీసం గౌరవం లేకుండా పోయిం దన్నారు. రానున్న ఎన్నికలు జగన్ అరాచక ముఠాకు, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి మధ్యనే అని స్పష్టం చేశారు. తర్వాత మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో గడి చిన అయిదేళ్లుగా రాష్ట్రంలో, వినుకొండలో నెల కొన్న తరహా పరిస్థితుల్ని ఎప్పుడూ చూడలేదన్నారు. దోచుకో వడం, దాచుకోవడం, అడిగితే దాడులు, దౌర్జ న్యాలు చేయడమే పనిగా పెట్టుకున్న వైకాపాను కట్టకట్టి బంగాళాఖాతంలోకి విసిరి వేయాల్సిన అవసరాన్ని ప్రజలంతా కూడా గుర్తించారన్నారు.

## వార్షికోత్సవం సందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన: జంగా



దాచేపల్లి మేజర్ న్యూస్

దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం జరిగే ఎనిమిది సంవత్సరములు అయిన సందర్భంగా ఆలయంలో టిడిపి నరసరావుపేట పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులు మన గ్రామం పై ఉండి వర్షాలు బాగా పడి నీటి ఎద్దడి లేకుండా పంటలు బాగా పండాలని ఆ తల్లి ఆశీస్సులు మన గ్రామం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య గ్రామ సర్పంచ్ జంగా సురేష్ ,టిడిపి నాయకులు అంబటి నవ కుమార్ జంగా సైదులు,తిరుమని శెట్టి ఆంజనేయులు, మీసాల కోటేశ్వరరావు, భూషణం చెన్నయ్య,బొంబోతుల శ్రీనివాసరావు, దాచేపల్లి నగర పంచాయతీ కౌన్సిలర్ షరీఫ్ గద్దేలవేదమని, మాజీ ప్రెసిడెంట్ చాప శేషయ్య, ఉప్పు కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## బేరింగ్ షాప్ లో అగ్ని ప్రమాదం



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని చెక్ పోస్టు నందు రహీం భాష గారి బేరింగ్ షాపు అగ్ని ప్రమాదానికి గురికావడం జరిగింది.అది తెలుసుకున్న టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవి ఆంజనేయులు వారి షాపును పరిశీలించి వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి ఎస్సై కె.వెంకట నారాయణ రెడ్డి

రెంటచింతల, మేజర్‌న్యూస్

అన్ని రకాల వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, అజాగ్రత్తతో వాహనాలను నడిపి ప్రాణాలను కోల్పోయి తమపై ఆధారపడ్డ కుటుంబాలను అనాధలుగా మార్చకండి అని ఎస్సై కె.వి నారాయణరెడ్డి అన్నారు.రెంటచింతలలో వాహనాలు తనిఖీలు చేశారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలను ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పనిసరిగా వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్నెస్ పత్రాలు వాహనాలో అందుబాటులో ఉండాలన్నారు.



ప్రమాదాలు జరిగినాక బాధపడకుండా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ప్రకారం వాహనాలను నడిపి తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కాపాడాలి అన్నారు.

## తెలుగుదేశం పార్టీ ని వీడి వైసిపి లోకి చేరిక



వినుకొండ, మేజర్‌న్యూస్

మండలంలోని ఉమ్మడివరం గ్రామ పంచాయతీ చెట్టుపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ కి చెందిన 15 కుటుంబాలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి ఈ 5 సంవత్సరాలలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి మరియు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు.

## తొలి సంధ్యపు పర్యటన గోపిరెడ్డి

నరసరావుపేట, మేజర్‌న్యూస్

పట్టణం లోని అరండల్ పేట లో గల మోర్ సెంటర్ ఓ దుకాణం నందు తేనేటి నీ ఆహ్వాదించారు. అనంతరం ప్రచారంలో భాగంగా చిరు వ్యాపారస్తులను, దుకాణదారులను పలకరించి వైయస్సార్ పార్టీ అందించిన పథకాల గురించి మాట్లాడారు వైయస్సార్ పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హరీష్ బాబు ఇంటింటి ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని 6వ వార్డ్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకుంటున్న వినుకొండ నియోజకవర్గ టీడీ పీ – జనసేన– బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్ బాబు మరియు జనసేన పార్టీ సమన్వయకర్త ఇన్చార్జి కొంజేటి నాగశ్రీను గారు.అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ – జనసేన – బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేద్దాం



మాచవరం, మేజర్ న్యూస్: గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి సోదరుడు అభిరామిరెడ్డి శనివారం మాచవరం మండలం మాచవరం గ్రామంలోని దివంగత పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ వంకాయల లక్ష్మీనారాయణ నివాసంలో వైసీపీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. మాచవరం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తన సోదరుడు కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమల పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రతి సంక్షేమ పథకాలను నగదును పెంచుకుంటూ పోతూ రానున్న ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా మేనిఫెస్టో తయారు చేశారని ఇది చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు . వైసీపీ నాయకులను కార్యకర్తలను సమస్యలను అడిగి తెలుసు కోగా మాచవరం మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేయాలని ఇప్పటికే ఎమ్మెల్యే కాస్ మహేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం కాసు అభిరామిరెడ్డిని మాచవరం ఆర్యవైశ్యులు, మండల వైసీపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, మాచవరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మాచవరం సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ అంబటికోటయ్య, దివంగత మాజీ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వర్లు కుమారుడు కొత్త కోటేశ్వరరావు ఎంపీటీసీ 1 సిహెచ్ గురవయ్య,గ్రామ ఇంచార్జ్ ఆవుల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ దార్ల నరసమ్మ నరసింహారావు, తండు కాశీ విశ్వనాథ్‌గౌడ్, కొత్త విశ్వనాథం, చింతపల్లి సైదా, పూర్ణచంద్రరావు, గంగిరెడ్డిపాలెం ఉపసర్పంచ్ చిన్న ఆంజనేయులు కే.రామారావు, నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని గీతాంజలి స్కూల్స్ నందు అత్యధిక మార్కులు సాధించిన పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు శనివారం స్కూల్ యాజమాన్యం అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా డిప్యూటీ డి ఇ ఓ శ్రీ వేణుగోపాల్,వినుకొండ అర్బన్ సీఐ సాంబశివరావు,నరసరావుపేట సింధు స్కూల్స్ అధినేత శ్రీ రామకృష్ణ పాల్గొని పదవ తరగతి 2024 ఫలితాలలో అత్యధిక మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించిన బి.వర్షిత, అలాగే 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరికీ మోమెంటోలు ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 600 కి గాను 594 మార్కులు పొందినటువంటి విద్యార్థిని వర్షిత రాబోయే పదో తరగతి విద్యార్థులకు మార్గదర్శకమని, అలాగే ఇప్పుడు పదో తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదవబోతున్న విద్యార్థులు తమ నడవడికను జాగ్రత్తగా చూసుకొని విద్యపై శ్రద్ధ వహించి జీవితంలో పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు మార్గ నిర్దేశకాలను సూచించారు. విద్యార్థులు మంచి విద్యతో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గీతాంజలిస్కూల్స్ కరస్పాండెంట్ వైయల్ కిషోర్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాచర్ల నియోజకవర్గంలో 3292కోట్ల అభివృద్ధి

### కారంపూడి మీడియా సమావేశంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండరెడ్డి



కారంపూడి మేజర్‌న్యూస్: గడిచిన ఐదు సంవత్సరాలలో మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి 3292 కోట్ల నిధులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఖర్చుచేసిందని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి. సాయిమార్కొండరెడ్డి మీడియకు తెలిపారు. కారంపూడిలో శనివారం వైసీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి సంక్షేమ పనులకు ఇంతమొత్తంలో జగనన్న ప్రభుత్వం ఖర్చు చేసిందని ఇందులో సంక్షేమ పథకాలకు 1796కోట్లు అభివృద్ధి పథకాలకు 1495 కోట్లు ఒక్క మాచర్ల నియోజకవర్గంలోనే ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అయన అన్నారు. అంతేకాకుండా గడిచిన ఐదు సంవత్సరాలలో కారంపూడి మండలానికి సంబంధించి 550 కోట్లు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమలకు నిధులు విడుదల చేసిందని అయన అన్నారు. గ్రామాల వారీగా పెద్దకొదమగుండ్ల సచివాలయనికి 21కోట్ల 70లక్షలు, పేటసన్నెగండ్ల సచివాలయనికి 20 కోట్ల 58 లక్షలు, కారంపూడి 1 సచివాలయనికి 23 కోట్ల 23 లక్షలు, ఒప్పిచర్ల 1సచివాలయనికి 13 కోట్ల 40 లక్షలు, ఒప్పిచర్ల 2సచివాలయనికి 13కోట్ల77లక్షలు, గాదెవారిపల్లి 28కోట్ల25 లక్షలు, చిన్నకొదమగుండ్ల 13 కోట్ల 73 లక్షలు, నరమాలపాడు సచివాలయనికి 25 కోట్ల 64 లక్షలు, చింతపల్లి 21 కోట్ల 2 లక్షలు, మిర్యాల 18కోట్ల 34 లక్షలు, కారంపూడి 2 సచివాలయనికి 28కోట్ల 30లక్షలు, చినగార్లపాడు 14కోట్ల 29 లక్షలు వివిధ పథకాల ద్వారా అభివృద్ధి సంక్షేమం జరిగిందని మండలంలో 6973 మంది రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కింద 33కోట్ల 17లక్షలు మంజూరు అయ్యాయని, వైఎస్ఆర్ ఉచిత పంట బీమా పథకం కింద 3628 మందికి 1కోటి 47 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని, వైఎస్ఆర్ చేయుట పథకం ద్వారా 2565 మందికి 19కోట్ల 23 లక్షలు అందజేయడం జరిగిందని, జగనన్న చేదోడు ద్వారా 195 మందికి 97,50,000, జగనన్న అమ్మఒడి ద్వారా 6811 మందికి 34 కోట్లు, జగనన్న వసతి దీవెన ద్వారా 1295 మందికి 12కోట్ల 41 లక్షలు, వైఎస్ఆర్ సున్నావడ్డీ పంట రుణాల కింద 2863 మందికి 8కోట్ల 75 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 7511 మందికి 136 కోట్ల 86 లక్షలు, వైఎస్ఆర్ భీమా ద్వారా 54 మందికి 54లక్షల 75 వేలు, వైఎస్ఆర్ కాపు నేస్తం ద్వారా 372 మందికి 2కోట్ల 76 లక్షలు తదితర పథకాల కింద కారంపూడి మండలంలో కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అయన తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో 20,798 మందికి ఇళ్ల పట్టాలు, ఎమ్మెల్యే సొంతనిధులతో ఈద్గాకు 35 లక్షలు, 2కోట్ల 50 లక్షలతో చర్చిలకు, 125 వాటర్ ట్యాంక్ లు,100 బోర్లు వివిధ కులాలకు కళ్యాణ మండపాలకు స్థలాలు 190 రోజులు 60వేల గృహాల ప్రత్యేక్షంగా సందర్శన, రెండు హైవేలు, రెండు ఇన్నర్ రింగ్ రోడ్లు, వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతుల సాధన మరియు పనుల ప్రారంభం వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పనులు మాచర్ల నియోజకవర్గ చరిత్రలో 2019 నుండి 2024 వరకు శాసనసభ్యులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి జరిగిందని ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డిని నియోజకవర్గ ప్రజలు మళ్ళీ ఆశీర్వాదిస్తే ఈసారి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అయన అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమనికి పట్టం కట్టాలని కళ్ళబొల్లి మాటలు చెప్పే వారి మాటలు నమ్మకుండా మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డికి అవకాశం కల్పిస్తే రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని అయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎంపీపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, జడ్పీటీసీ షఫీ, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ కొమ్ము చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, రిటైర్డ్ విఆర్ఓ పలిశెట్టి. కోటేశ్వరరావు, పాతూరి. రామిరెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై పోస్టల్ ఆవిష్కరించిన యరపతినేని, కేశన



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ వైఫల్యాలు,అరాచకాలపై టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి(ఎన్.డి.ఎ) ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు,కేశన శంకరరావు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర రావు, యువజన విభాగం అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ యాదవ్,తురక వీరస్వామి,జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య,బీసీ నాయకులు అక్కినపల్లి బాలయ్య,అధికార ప్రతినిధి బాదుగుండ్ల శ్రీనివాసరావు,వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తన్నీరు రాంజనేయులు,వెంకయ్య,జిల్లా ప్రెసిడెంట్ యామా మురళి, నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు,పట్టణ అధ్యక్షులు యడవల్లి కొండలు,ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి దూదేకుల ఖాసిం,పుల్ల శ్రీరామ్, చింతల అజయ్, యలగాల శేషగిరి,యలగాల రామారావు, దాసరి నాగరాజు, బత్తుల రాంబాబు, టిడిపి,జనసేన,బిజెపి పార్టీల,నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: మండలంలోని జానపాడు గ్రామ పరిధిలో ఆక్స్ఫర్డ్ సాయి విహార్ నందు సర్వే నంబర్ 848లో పిడుగురాళ్ల రెవెన్యూ వారు బోర్డు ఏర్పాటు చేసి. ఇది వాగు పోరంబోకు (ప్రభుత్వ భూమి)ఈ భూమిని ఎవరైనా ఆక్రమించాలని చూస్తే శిక్షార్హులని బోర్డు ఏర్పాటుచేశారు. అయినా ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి.చిరుమామిళ్ల ఏడుకొండలు అలియాస్ కొండలు అనే వ్యక్తి ఈ భూమి నాది అని చెబుతూ బోర్డు తీసేసి షెడ్డు నిర్మాణం చేస్తూ.. ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఇకనైనా స్థానిక పంచాయతీ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని ప్రజా సంఘాల నాయకులు ఆర్టిఐ,ఎంసిపిఐ,సిపిఐ,పిడిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

## ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు - పిడుగురాళ్ల పట్టణ, రూరల్‌లో పర్యటించిన లావు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: వచ్చే పది రోజుల్లో ప్రతి కార్యకర్త, నాయకుడు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. శనివారం రూరల్ పరిధిలోని పెద్ద అగ్రహారం, చెన్నాయపాలెంలో ఆయన పర్యటించారు. ముందుగా పిడుగురాళ్ల పట్టణంలో, బీసి లీడర్ గుర్రపుశాల రామకృష్ణ కుమార్తె వివాహం సందర్భంగా వారి గృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పిడుగురాళ్ల మండలం, పెదఅగ్రహారంలో బత్తుల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ గ్రామ నాయకులతో సమావేశం అయ్యి ఎన్నికల వ్యూహంపై మాట్లాడారు. పిడుగురాళ్ల మండలం చెన్నయ



పాలెం గ్రామానికి చేరుకొని, ముందుగా గ్రామ దేవత మద్దిరాలమ్మ గుడి వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి గ్రామంలో పర్యటించారు. ఇటీవల టిడిపిలో చేరిన ఎర్రం శ్రీనివాసరావు, మరో 10 కుటుంబాల వారిని కలిశారు. అనంతరం ఎస్సీ కాలనీలో ప్రచారం చేశారు. ఎన్నికలు కొన్ని రోజులే ఉన్నాయని, ప్రతి ఒక్కరూ టిడిపి చేయబోయే మంచిని జనాల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు జరిగే మంచి, సామాన్యుడు సంతోషంగా జీవించే పరిస్థితి, పల్నాడుకి నీటిని తెచ్చుకోవడం వంటి వాటిని ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలు ఎంపీ అభ్యర్థి వెంట పిడుగురాళ్ల మండల పార్టీ అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, అత్తోట నరసింహారావు, బండారు శ్రీను, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి బాధ్యత నాది

## అచ్చంపేట మండల పరిధిలోని కోగంటివారిపాలెం, అంబడిపూడిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం



అచ్చంపేట, మేజర్‌న్యూస్: ఐదేళ్లలో నియోజక వర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలబెట్టిన తనను గెలిపించే బాధ్యత ప్రజలదైతే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండల పరిధి లోని కోగంటివారిపాలెం, అంబడిపూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం అందడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే శంకరరావుకి అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా పూలు చల్లుతూ జేజేలు పలికారు. ప్రచారంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ 2019లో తాను వచ్చేనాటికి రోడ్లు దీనావస్థలో ఉంటే ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో అన్ని రోడ్లు బాగు చేశామన్నారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు 149 కోట్లతో పూర్తి చేస్తున్నామన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి కూడా టెండర్ పూర్తైందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను కాబట్టే ఇప్పుడు ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానన్నారు. టీడీపీ నేతలు ఏం అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. గ్రామస్థులు కూడా కులం, మతం, పార్టీలు చూడకుండా మంచి చేసిన వారిని గుర్తించి ఓట్లు వేయాలని సూచించారు. అప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు 83 కోట్లతో స్కూళ్లు బాగు చేశామన్నారు. 27కోట్లతో ఆస్పత్రులు బాగు చేశామన్నారు. టీడీపీ హయాంలో ఒక్క ఆస్పత్రి బాగు చేశారా ఒక్క స్కూల్ బాగు చేశారా అని ప్రశ్నించారు. 2014లో పొత్తులు, బూటకపు హామీలతో ప్రజలను మోసంచేసిన చంద్రబాబు మళ్లీ అదే కుట్రమార్గంలో వస్తున్నారన్నారు. అలాంటి వారికి ఓటు వేస్తే పెత్తందార్ల పాలనతో పేదలు ఇబ్బందులు పడతారన్నారు. పేదల పక్షాన నిలబడి మేలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం చూసి మరోసారి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై డా॥అమూల్య ఎన్నికల ప్రచారం

నరసరావుపేట మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు తీర్చి,ప్రజలకు అండగా నిలిచే వారినే నాయకుడిగా ఎన్నుకుందామని నరసరావుపేట ఎన్డీఏ కూటమి అభ్యర్థి డా॥చదలవాడ అరవింద బాబు కుమార్తె డా॥అమూల్య పిలుపునిచ్చారు శనివారం పట్టణంలోని వల్లప్ప చెరువు ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ వద్ద ఎన్నికల ప్రచారం చేపట్టారు, సాయంత్రం 34వ వార్డు బరంపేట చప్టా,బీసీ కాలనిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మహిళలు,పెన్షన్



దారులతో ప్రత్యేకంగా చర్చించారు.జగన్ రెడ్డి పాలనలో పెరిగిన ధరల గురించి వివరించారు. పెన్షన్ వ్యవస్థను బలోపేతం చేసింది చంద్రబాబు మాత్రమేనన్నారు.కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారానే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. ఈ మేరకు సూపర్ సిక్స్ పథకాలు, ఇతర హామీలను వివరించారు.

# అరాచక పాలన అంతం... కూటమి పంతం..!!

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే కూటమి ఎన్డీఏ చార్జి షీట్‌ని ఆవిష్కరించిన మాజీ మంత్రి "కన్నా" లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తనపల్లి పట్టణం రఘురాం నగర్ "కన్నా" కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో "ఎన్డీఏ చార్జి షీట్" ని ఆవిష్కరించారు. జగన్ చేసిన అరాచకాలు అవినీతి పై సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడారు. విశ్వసనీయత నైతికత లేని ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి. మద్యం రేట్లు పెంచి లక్ష కోట్లు దోచుకున్న తాడేపల్లి ప్యాలెస్. పదిసార్లు కరెంటు చార్జీల బాధతో ప్రజలపై 75 వేల కోట్ల భారం వేశారు. జల విద్యుత్ శక్తి ప్రాజెక్టులు ఒప్పందలు రాష్ట్ర ప్రభుత్వ పాల నిర్ణయాలు అరాచకాలు ప్రజలకు శాపాలు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల సబ్ ప్లాన్ నిధుల లక్ష కోట్ల దారి మళ్లింపు. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారు. కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక వాటిని నిర్వీర్యం చేసిన జగన్. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్రహీనుడు జగన్. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం. గిరిజనుల గోడుని ఎన్నడు పట్టించుకుని వైఖరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది. కేంద్ర ప్రభుత్వ పథకాల పైన జగన్ స్టిక్కర్లు. పోలవరం నదుల అనుసంధానం విధ్వంసం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అవాస్తవం ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశాడు. ల్యాండ్ మాఫియా గద్దలు వైకాపా నాయకులు. ఇసుక గ్రావెల్ మాఫియా రాష్ట్రంలో లక్ష కోట్ల దోపిడీచేశారు. రాజధాని అమరావతి విధ్వంసం చేశారు మూడో లక్షల కోట్ల ప్రభుత్వ సంపద నిరుపయోగంగా మూడుముక్కల రాజధాని ఆటతో దేశంలో నవ్వులపాలు చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం తిరోగమనం. అస్మాదియా కంపెనీలకు లక్షల ఎకరాల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల తీరు ఐపిసి కాదు వైసిపి కోడ్ నడుస్తుంది. ఆంధ్రప్రదేశ్లో పెరుగుతున్న నేరాలు పిల్లలపైన అత్యాచారాలు. షెడ్యూల్ కులాలు, తెగలపై దౌర్జన్యాలు పెరిగాయి.. ఏదేళ్లలో జగన్ నిజ స్వరూపం బయటపడింది ఇది ఒక నరరూప రాక్షసుడు మళ్ళీ ఇంకోసారి అధికారం వస్తే ఈ రాష్ట్రం అంధకారంలోకి నెట్ వేస్తాడు. ఈ రాష్ట్రాన్ని రక్షించుకోవడం కోసం అన్ని పార్టీలు ఏకమై. రైతుల భవిష్యత్తును నిర్ణయించడానికి నిరుద్యోగుల భవిష్యత్తు కాపాడుటం కోసం రాజధానిని కాపాడుకోవడం కోసం పోలవరం నిర్మాణం కొరకు గోదావరి కృష్ణా నదికి తీసుకువచ్చి పల్నాడు ప్రాంతాలకు అందించడమే లక్ష్యం. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా పాడి పరిశ్రమలు మెరుగ్గా ఉండాలన్న జనసేన తెలుగుదేశం బిజెపి ప్రభుత్వం రావాల్సిందే కావున మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి శాసనసభ్యుడిగా నన్ను, పార్లమెంట్ సభ్యుడిగా కృష్ణదేవరాయల్ని కన్నా లక్ష్మీనారాయణ కోరారు.

# అక్రమ తెలంగాణ మద్యం పట్టివేత



మాచవరం మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని ఫ్లేయింగ్ స్క్వాడ్ మండల అధికారి సురేష్ ఆధ్వర్యంలో పట్టుబడినట్లు మాచవరం ఎస్సై అమీరుద్దీన్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళ్తే.. ఫ్లేయింగ్ స్క్వాడ్ టీమ్‌కు తెలంగాణ నుండి అక్రమ మద్యం తరలిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తాడుట్ల కోట సమీపంలో దాడులు నిర్వహించగా సుమారు 35 వేల రూపాయలు విలువ చేసే తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ 180ఎంల్ సీసాలు 218, మరియు 90ఎంల్ సీసాలు 95 తనిఖీల్లో లభ్యమయినట్లు పేర్కొన్నారు. ఫ్లేయింగ్ స్క్వాడ్ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అక్రమ మద్యం మాచవరం మండలం, చెన్నాయపాలెం గ్రామానికి చెందిన సపావత్ నరసింహ నాయక్ కు సంబందించిన మద్యంగా పోలీసులు గుర్తించి నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం ఎస్సై అమీరుద్దీన్ తెలిపారు.

# అభివృద్ధి కావాలా....అరాచకం కావాలా







**-చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభివృద్ధి -సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యం**


**-అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి**

**-అధికారంలోకి రాగానే గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు:యరపతినేని**

గురజాల, మేజర్‌న్యూస్: గురజాల మండలంలోని సమాధానంపేట గ్రామంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సమాధానంపేట గ్రామంలోని విగ్నేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించి, అనంతరం గ్రామంలోని మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలో యరపతినేని కోసం రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేనిని నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో యరపతినేని మాట్లాడుతూ అభివృద్ధి కావాలా... అరాచకం కావాలా...? సంక్షేమ రాజ్యం కావాలా...చీకటి రాజ్యం కావాలా... సమర్థవంతమైన పాలన కావాలా...రాక్షస పాలన కావాలా...? స్వర్ణ యుగం కావాలా... రాతియుగం కావాలా ప్రజల ఆలోచన చేయాలని, మాయాలు, మోసాలు చేసేందుకు వైసిపి సిద్ధం అంటుంది...మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే మీ భూములు మీవి కాకుండా పోతాయని, ఇక రాష్ట్రం వదిలి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మే 11 జరుగునున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులుకూరి కాంతారావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, యువ నాయకులు జంగా వెంకట కోటయ్య , తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బిజెపి కార్యవర్గ సభ్యులు అమృత లింగేశ్వరరావు, జనసేన జిల్లా కార్యదర్శి బడిదల శ్రీను, జనసేన గురజాల మండల పార్టీ కన్వీనర్ ఉప్పిడి నరసింహారావు, గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గురజాల మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మిట్టగుడిపాడులో గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అభిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మిట్టగుడిపాడు గ్రామం1994-2009 వరకు గురజాల నియోజకవర్గంలో ఉండేదని ఆ కాలంలో గ్రామం అంతా వన్ సైడ్ గా తెలుగుదేశం పార్టీ కోసం చాలా కష్టపడిందని ఆనాడు ఫ్యాక్షన్ రాజకీయాలకు గొట్టం రామకోటి రెడ్డి,కోటిరెడ్డి, సిద్దారెడ్డి,మరికొందరు చనిపోయారని గుర్తు చేసుకున్నారు,చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటానన్నారు,రానున్న శాసనసభ ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుంచి నేను మాచర్ల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీ అభ్యర్థిగా లావు కృష్ణదేవరాయలు తెలుగుదేశం పార్టీ తరపున నిలబడుతున్నాము, ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, 2014 నుంచి 19 వరకు అభివృద్ధి జరిగిందని తర్వాత రాష్ట్రం గంజాయి రాష్ట్రంగా మారిపోయింది అన్నారు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై చంపిన కేసులు పెట్టిన పోలీస్ స్టేషన్లో పెట్టి కొట్టిన ఎన్నో అవమానాలు భరించి తెలుగుదేశం పార్టీ జెండాను మోసారు, ప్రతి ఒక్కరు ఈ 13 రోజులు కష్టపడితే ఈ రెండు నియోజకవర్గాలలో తెలుగుదేశం జెండా ఎగరవేస్తామన్నారు, గెలిచిన తర్వాత రెండు నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు, నియోజకవర్గాల్లో చాలా సమస్యలు ఉన్నాయి , కొత్త ఫ్యాక్టరీలు వస్తాయి నిరుద్యోగులు ఉద్యోగాలు ఇస్తాము గురజాల నియోజకవర్గం జిల్లాగా చేయాలి, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని వాటిని చేరువ చేసే ప్రభుత్వం బిజెపి ,జనసేన, తెలుగుదేశం పార్టీ కూటమి అన్నారు, పార్లమెంట్ సీట్లో 25 25 వస్తే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి కేంద్రంతో కలిసి మనకి రాష్ట్రానికి రావాల్సిన నిధులు మనం తీసుకొచ్చుకోవాలి, మనం రాజధాని కట్టుకోవాలి పోలవరం కట్టుకోవాలి సాగర్ జలాలు వాటన్నిటికీ పరిష్కారం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కార్యకర్తలందరూ కలిసిమెలిసి ధైర్యంగా పనిచేయండి. ఈ ఐదేళ్లలో నిన్న కష్టాలు పడ్డరు ఈ 14 రోజుల కష్టపడి మే 13న మనం అధికారానికి రాబోతున్న రాష్ట్ర మొత్తం అభివృద్ధి పథంలో నడుపుదామన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి,మాజీ పిహెచ్సి చైర్మన్ బోడపాటి రామకృష్ణ టౌన్ అధ్యక్షుడు మూలి రాజా రెడ్డి,మాజీ ఎమ్.పి.టి.సి మర్రి రాజ్ కుమార్(బాబు),సీనియర్ నాయకులు దండే శివయ్య,గొట్టం గురవారెడ్డి,గొట్టం రామకోటి రెడ్డి,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను పరిష్కరించాలి

మాచర్ల మేజర్‌న్యూస్ః మాచర్ల పట్టణంలో నీటి కోసం పేదలు కటకటలాడుతున్నారు.బిందెడు నీళ్ల కోసం మున్సిపాలిటీ అధికారులు పంపించే అరాకొర నీళ్ల ట్యాంకులు సరిపోక శనివారం ఉదయం పట్టణంలోని 31వ వార్డు పోలీస్ క్వార్టర్స్ లైన్ లో నీటి కోసం పడిన తిప్పలు అన్నీ ఇన్ని కావు..ఈ క్రమంలో పోట్లాటలు జరుగుతున్నాయి. వేసవి కాలం కావడంతో ఉన్న బోరులో జలాలు అడుగంటి పోయాయి.దానికి పైపులు పెంచడమో లేదా మరలా బోరు లోతుగా వేయడమో చేసి నీటి సమస్యను తీర్చాల్సిన బాధ్యత గల పురపాలక సంఘ అధికారులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదు.ఆవార్డు ప్రజలు పలుమార్లు అధికారులను వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతుంది.దీంతో వారు పంపించే అరాకొర నీళ్ల ట్యాంకులు సరిపోక శనివారం ఉదయం ట్యాంకు వద్ద నీటి కోసం ప్రజలు నానా తిప్పలు పడ్డారు.ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని 30,31వార్డుల ప్రజలు కోరుతున్నారు.

